క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ముదిగొండ: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో 27మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి దుర్గలు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు వితరణ



పట్టాలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం సూర్యదేవర శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన నల్లమోతు రవి, బి.శిరీష అనే రైతులకు పంటలు ఆరబెట్టుకునే పట్టాలు వితరణగా అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు ఉంద్రు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, గంగవరపు కిషన్‌రాయ్, వుయ్యూరి రామకృష్ణ, మిట్టపల్లి నాగి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

వేంసూరు: ఇష్టంగా చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి సీహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం చింతా కృష్ణయ్య వితరణగా పంపిణీ చేసిన నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లను ఆయన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకయ్యమ్మ, భీమిరెడ్డి ముత్తారెడ్డి ముల్లంగి శ్రీను పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మధిరరూరల్: మధిర వర్తక సంఘం ఆవరణలో ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిరుపేదలకు అన్నదానం చేశారు. దాచేపల్లి రాము, బవిరిశెట్టి రవికుమార్, కంభంపాటి సర్వేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకుడు కపిలవాయి జగన్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీవారం స్వామివారి సన్నిధిలో దాతల సహకారంతో నిరుపేదలకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

కారేపల్లి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కారేపల్లి గ్రామానికి చెందిన దుండి నారాయణ కుటుంబానికి బీఆర్‌ఎస్ మైనార్టీసెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ 50కేజీల బియ్యంతో పాటు, రూ.3వేలు ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎండీ ఖలీలుల్లాఖాన్, సోమందుల నాగరాజు, పేర్ని వెంకటేశ్వర్లు, తురక రవి, దుండి సీతారాములు, దుండి కోటయ్య, నాగేశ్వరరావు, హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు, జూపల్లి వెంకన్న, గోపి, రామారావు, విజయ్, కృష్ణ, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



నరసింహారావును సన్మానిస్తున్న గ్రామస్తులు

తల్లాడ: అన్నారుగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పనిచేసిన ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు కొణిజర్లలోని పెద్దగోపతికి బదిలీ అయ్యారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన గ్రామస్తులు శనివారం పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మమత, మల్లికార్జున్, రమేష్, కృష్ణయ్య, వెంకటయ్య, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

అతివలకు వరం.. ఆరోగ్య మహిళ

- ప్రతీ మంగళవారం ఉమెన్స్ క్లినిక్ సేవలు
- 8 రకాల వ్యాధులకు చికిత్స
- ఇప్పటి వరకు 2,629 మందికి పరీక్షలు

మహిళల ఆరోగ్యం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోలేకనో.. ఆర్థిక భారం తోనో.. అవగాహన లేకనో.. కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అలాంటి వారికి ఈ కార్యక్రమం వరంగా మారింది.



చెన్నూరులోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం

కల్లూరురూరల్: పేద మహిళల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2023 మార్చి 8న ఆరోగ్యమహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 33 జిల్లాలోని 273 ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని మంజూరు చేశారు. పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బందిచే ఈ క్లీనిక్స్ నిర్వహిస్తున్నారు.

ప్రతీ మంగళవారం..

కేవలం మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే ఈ క్లీనిక్స్ నిర్వహిస్తున్నారు. కల్లూరులోని చెన్నూరులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహిళా వైద్యురాలు డాక్టర్ తపస్సుం మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ ఈ ప్రాంత మహిళల ఆరోగ్య సంరక్షణకు విశేషంగా కృషి చేస్తున్నారు.

నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు..

చెన్నూరులోని పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల్లో డాక్టర్ తపస్సుం ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళల సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలు, రుతుక్రమ సమస్యలు వాటి నివారణ, యుక్త వయస్సు, కిషోర బాలికలకు సురక్షితమైన శానెటరి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత, కౌమార యువతులు, పాలిచ్చే తల్లులు, మహిళలకు స్తనాల్లో గడ్డలు, రుతుస్రావం సరిగా రాకపోవడానికి కారణాలు తదితర అంశాలపై వైద్యులు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు.

చెన్నూరులో 2,620 మందికి పరీక్షలు..

ఆరోగ్య మహిళ కార్యక్రమం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు చెన్నూరులో 2,620 మంది మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించారు. మరో 380 మంది మహిళలకు ఉన్నత స్థాయి వైద్యం అవసరమైనందున ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటిలో వామోగ్రామ్, అల్ట్రాసౌండ్, కలనోస్కోపి, క్రియోథెరపీ, పాప్స్ నియర్, బయోప్సి వంటి వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు.

వరంగా మారిన ఆరోగ్య మహిళ..

మహిళలకు వచ్చే వివిధ అనారోగ్య సమస్యలపై పరీక్షలు చేయించుకునేందుకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే స్తోమత లేని మహిళలకు ఈ కార్యక్రమం వరంగా మారింది. కేవలం మహిళ వైద్యులు, మహిళా సిబ్బందిచే నిర్వహిస్తున్న ఈ క్లినిక్‌లో అనారోగ్య సమస్యలతో వచ్చే మహిళలు తమ ఇబ్బందులను వైద్యులతో చెప్పేందుకు అవకాశం ఉంటుంది. ఆరోగ్య మహిళా కార్యక్రమం వల్ల కల్లూరు మండలంలోని చెన్నూరు, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, రావికంపాడు, ఎర్రబోయినపల్లి, తాళ్లూరు, పోచవరం, వెంకటాపురం, యజ్ఞనారాయణపురం, లింగాల, వెన్నవల్లి తదితర గ్రామాల మహిళలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుంటున్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందని డాక్టర్ తబుస్సుం తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ తబుస్సుం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మెరుగైన సేవలు అందించాలి



పీహెచ్‌సీని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ వినోద్

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీకి మూడు రోజులకు ఒకసారి డాక్టర్ వస్తారని, రోగులకు మెరుగైన సేవలు అందడం లేదని పలువురు గ్రామస్తులు జెడ్పీ సీఈఓ వినోద్ ఎదుట వాపోయారు. శనివారం బనిగండ్లపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జెడ్పీ సీఈఓ ఆకస్మికంగా సందర్శించారు. భవన నిర్మాణాన్ని పది రోజుల్లో పూర్తి చేసి డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ఆ పక్కనే ఉన్న పీహెచ్‌సీ కేంద్రాన్ని పరిశీలించగా.. డాక్టర్ లేకపోవడంతో స్టాఫ్‌నర్సును వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుడు వేమిరెడ్డి రాంరెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు స్పందిస్తూ ఆస్పత్రికి రెగ్యులర్ డాక్టర్ లేరని ఇన్‌చార్జ్ డాక్టర్ మూడు రోజులకు ఒకసారి వస్తారని ఫిర్యాదు చేశారు. రోగులకు సేవలు సక్రమంగా అందడం లేదని వాపోయారు. ఎంపీడీఓ సురేందర్, సూపర్‌డెంట్ వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి



వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దిద్దుపూడి గ్రామస్తులు

వైరా: తమకు చెందిన ప్లాటును కొంత మంది వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని, తక్షణమే విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని కొణిజర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు శనివారం వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. గ్రామానికి చెందిన మక్కళ్ల వెంకమ్మ, రమణ, చల్లా కేశమ్మ, చల్లా తిరపతమ్మ, మక్కళ్ల లక్ష్మిలు సర్వే నంబర్ 23, 73 లో గల అసైన్డ్ భూమిలో గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారు. గత ఏడాది వర్షాల సమయంలో మునక ఉండటంతో వేరే ప్రాంతంలో ఉంటున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన నాగరాజు, యల్లయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాము, శ్రీనివాసరావు లు ఆట్టి భూమిని ఆక్రమించుకుని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ మేరకు దొంగ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

తప్పులు సరిచేయండి

కొణిజర్ల: ప్రభుత్వం హడావిడిగా ప్రజాపాలన పేరుతో తీసుకుని ఆన్‌లైన్ చేసిన దరకాస్తుల్లో తప్పులు తడకలు ఉన్నాయని వాటిని తక్షణమే సరి చేయడానికి ప్రభుత్వం కరెక్షన్ ఆప్షన్ ఇవ్వాలని సీపీఐ జిల్లా నాయకుడు మాజీ జెడ్పీటీసీ దొండపాటి రమేష్ కోరారు. ఈ మేరకు శనివారం కొణిజర్ల ఎంపీడీఓ ప్రభాకరరెడ్డికి, తహసీల్దార్ వి.రాంబాబుకు వినతిపత్రం ఇచ్చారు.

ఆన్‌లైన్ నమోదులో తప్పులు దొర్లడం వల్ల జీరో కరెంట్ బిల్లు, రూ.500 గ్యాస్ పథకానికి, పింఛన్లకు పలువురు అర్హులు కాకుండా పోయారన్నారు. ప్రభుత్వాధికారులు తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వర్ణ రమేష్,, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, చింతనిప్పు చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

వైరారూరల్: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తేలికపాటి వర్షాలు రావడంతో పత్తి విత్తనాలు వేశామని ఆ తర్వాత ఎండలు అధికంగా ఉండడంతో విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దాంతో ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతు సంఘం నాయకులు మేడా శరబంధి, యనమద్ది రామకృష్ణ, షేక్. జానీమియా, బాణాల కృష్ణమాచారీ, హరి వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అభినందనల వెల్లువ..

ఇబ్రహీంకు అభినందనలు

తల్లాడ: ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోషియేషన్ హైదరాబాద్ సర్కిల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా షేక్ ఇబ్రహీం ఎన్నిక కావడం పట్ల తల్లాడ ఎస్‌బీఐ సిబ్బంది అభినందనలు తెలిపారు. శుక్రవారం జరిగిన ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోషియేషన్ హైదరాబాద్ ఎలక్షన్స్‌లో షేక్ ఇబ్రహీం ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాకు జనరల్ సెక్రటరీగా అత్యదిక మెజార్టీతో గెలుపొందారు. ఇబ్రహీం తల్లాడ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై ఖమ్మం మెయిన్ బ్రాంచ్‌కు వెళ్లారు. ఇబ్రహీం జనరల్ సెక్రటరీగా ఎన్నిక కావడం పట్ల తల్లాడ ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ, ఎకౌంటెంట్ శ్రీనివాస్, బాలు, భువన, ప్రియాంక అభినందనలు తెలిపారు.

జలదాతకు..

మధిర: మధిర ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు నెలలకు పైగా బస్సు ప్రయాణికులకు తాగునీటిని అందించిన ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులను శనివారం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో సన్మానించారు. చలివేంద్రం ఏర్పాటు చేసి రోజుకు 500 లీటర్ల శుద్ధి చేసిన చల్లని నీటిని అందించిన ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి దంపతులను ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన బొల్లెద్దు సంధ్య, అరుణకుమారి, కోనా ఈశ్వర్, డాక్టర్ మల్లికార్జున్ తదితరులకు అభినందనలు తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలను పరిశీలిస్తున్న ఎస్సై రవి

ఏన్కూరు: తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు స్థానిక గురుకుల పాఠశాలలో శనివారం నాలుగో తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సై జాదావత్ రవి ప్రారంభించారు. తొమ్మిది రకాల ఈవెంట్స్‌లలో బ్యాటరి టెస్ట్ నిర్వహించి, జిల్లాస్థాయి కనీసం 10 మార్కులు దాటిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దంపతుల మృతిపై సంతాపం



అంజనేయులు, నరసమ్మ మృతదేహాల వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన దంపతులు వల్లపు అంజనేయులు, నరసమ్మ మృతదేహాలను డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌లు శనివారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు పొదిల హరినాద్, పుచ్చకాయల వీరభద్రం, బోళ్ల గంగారావు, వల్లపు కొండలు, బండారు తిరపతిరావు, నాగరాజు, ధరావత్ శంకర్, మాజీ సర్పంచ్ సురేష్ ఉన్నారు.

నేడు ముత్యాలమ్మకు జలాభిషేకం

తల్లాడ: తల్లాడ గ్రామంలో వేంచేసి ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం ఉదయం 9 గంటలకు వర్షాలు కురవాలని జలాభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకుడు కంచెల సతీష్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని, అమ్మవారికి జలాభిషేకం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ జలాబిషేక కార్యక్రమాన్ని తల్లాడ గ్రామస్తులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

23,24 తేదీల్లో సీపీఎం శిక్షణా తరగతులు

మధిర: స్థానిక బోడెపుడి భవన్‌లో ఈ నెల 23, 24 తేదీల్లో సీపీఎం మండల, పట్టణ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతాయని సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు రుణమాఫీ వరం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు

సత్తుపల్లి: ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలు రుణమాఫీకి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించటం వరమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 15 కల్లా రూ.2 లక్షల రుణమాఫీని చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటం పట్ల రైతుల నుంచి హర్షాతిరేఖాలు వ్యక్తమౌతున్నాయన్నారు.

పోడు సమస్యను పరిష్కరిస్తాం..

అయ్యగారిపేట రెవెన్యూపరిధిలోని గుడిపాడులోని 25 ఎకరాల పోడు సమస్యను పరిష్కరించేందుకు ఉన్న అవకాశాలన్ని వినియోగించుకుంటామని ఎమ్మెల్యే గిరిజనులకు హామీ ఇచ్చారు. అటవీశాఖ ఎఫ్‌డీఓ మంజులతో కలిసి పోడు భూముల సమస్యను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలపై నిర్ణయం తీసుకునే వరకు ఎటువంటి వివాదాలు తలెత్తకుండా అటవీశాఖ అధికారులు సమన్వయంగా వ్యవహరించాలన్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా షిర్డి వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమావేశంలో మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, శివవేణు, మొరిశెట్టి సాంబశివరావు, ఎస్‌కె మౌలాలి, మారుతి సూరిబాబు, ఎస్‌కె రఫీ, ఎండి గఫార్‌ఖాన్, దూదిపాల రాంబాబు, పింగళి సామేలు, వీరివాడ నాగభూషణం, టోపి శ్రీను పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

వేంసూరు/పెనుబల్లి/కల్లూరురూరల్: రాష్ట్రంలోని రైతాంగానికి ఒకేదఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసేందుకుగాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేంసూరులో, కల్లూరులో సీఎం చిత్రపటానికి, పెనుబల్లిలోని గాంధీ సెంటర్‌లో సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యే రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చాకాయల సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాఘవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సీతారామారావు, మాధవరెడ్డి, రామారావు, నవజీవన్, కరీముల్లా, చెన్నారావు, చందర్‌రావు, యాకూబ్‌అలి, రహమత్, ప్రభాకర్ చౌదరి, నరేష్, భరత్, కేవీఆర్, కాంతారావు, కిషోర్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తాం..



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్

సత్తుపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్ర వేలంపాటను ఐఎన్‌టీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ సంఘం జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. శనివారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఫిట్ సెక్రటరీ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికీ ఐఎన్‌టీయూసీ సహించదన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర భట్టి విక్రమార్క, క్రాంతికుమార్, చెన్నకేశవ, బాలాజీ, నరేష్, సమ్మయ్య, కోటి, ఐవి రెడ్డి, రామచందర్, సందీప్, దావూద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఇక్బాల్ పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే..

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ వనరులు, సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.శరత్ అన్నారు. దేశంలోని 500 కోల్ బ్లాక్‌లో ఇప్పటికే 300 బ్లాక్‌లను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు దరాదత్తం చేసిందన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మోదీ సర్కార్ బొగ్గు గనులను చౌకగా వేలం పెట్టి కార్పొరేట్లకు అమ్ముకుంటుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు సర్వేశ్వరరావులు తెలిపారు. సీఐటీయూ పిలుపు మేరకు జేవీఆర్‌ఓసీలో సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఫిట్ కార్యదర్శి కె.రమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరుపతిరావు, వెంకటరావు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం కమ్యూనిజం

సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు..



బోనకల్: మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

బోనకల్: సమాజం కోసం, సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని జానకీపురంలో ప్రారంభమైన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత లౌకికతత్వ భారత రాజ్యాంగాన్ని మతతత్వ భారతరాజ్యాంగంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. వెంకయ్య నాయుడు కేంద్ర గ్రామీణ ఉపాధి శాఖామంత్రిగా ఉన్న సమయంలో విద్యావ్యవస్థ మలినమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందం శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలపై దాడులు పెరిగాయి..

ముదిగొండ: ప్రశ్నించడమే నేరమనీ సమాజంలో ప్రజలపై దాడులు పెరిగాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు మన్నేపల్లి సుబ్బారావు అన్నారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో రెండు రోజులు పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నిబద్ధత గల కార్యకర్తలుగా తయారై సమాజమార్పునకు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైఎస్‌ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీటీసీ సభ్యురాలు కోలేటి అరుణ, నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, మందరపు వెంకయ్య, వేల్పుల భద్రయ్య, కల్యాణ్, ఉపేందర్, బాస్కర్‌రావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో స్వర్ణోత్సవ పూజలు



స్వర్ణోత్సవ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీకోదండ రామాలయం స్వర్ణోత్సవం(50వ) వేడుకల పూజలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేదపండితుల పర్యవేక్షణలో మూలవిరాట్లను అభిషేకాలు, పుట్టమట్టి సేకరణ, వాస్తు హోమం, పుష్పయాగం పూజలు నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ వరకు నిర్వహించే వేడుకల కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించారు. 23న అగ్నియాగశాల ప్రవేశం, హోమాలు, శ్రీహనుమాన్ చాలీసా పఠనం, దీపోత్సవ కార్యక్రమాలు, 24న స్వామికి కుంభ అవాహనం, మహా కుంభాభిషేకం, శ్రీరామపట్టాభిషేకం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కొత్తూరు సత్యనారాయణ, అనుమోలు సురేష్‌కుమార్, తోట రమేష్‌బాబు, చలసాని సాంబశివరావు, గుడిమెట్ల గాంధీ, కోరుకొండ వెంకటేశ్వరరావు, సాంబశివగుప్తా, రమేష్ పాల్గొన్నారు.

ముగిసిన ప్రీస్కూల్ శిక్షణ



శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీలతో ఐసీడీఎస్ సీడీపీఓ దయామణి

కారేపల్లి: ఈ నెల నుంచి జరిగిన ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధన శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా హాజరైన ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సీడీపీఓ దయామణి మాట్లాడుతూ.. జూన్, జులై నెలలకు సంబంధించిన సిలబస్ వంటి తదితర అంశాలపై మొదటి విడతలో కామేపల్లి, కారేపల్లి మండలాలకు చెందిన 35 మంది అంగన్‌వాడీ టీచర్లకు మొదటి బ్యాచ్‌కు అంగన్‌వాడీ ప్రీస్కూల్ శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, రాధ, రోహిణి, సుభద్ర, రేఖాబాయి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న దండు ఆదినారాయణ

సత్తుపల్లిరూరల్: ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. శనివారం మండలంలోని రామానగరంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి మాట్లాడారు. గత మూడు నెలలుగా కూలీలకు వేతనాలు ఇవ్వలేదని, మోదీ ప్రభుత్వం ఉపాధి పథకాన్ని తీసేసే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు ముత్యాలు, పలగాని మహేశ్వరి, జల్లి మల్లయ్య, రాములమ్మ, సుజాత, లక్ష్మి, ప్రసాద్, సత్యం, వెంకటేశ్వరరావు, దుర్గమ్మ పాల్గొన్నారు.